ఉద్యోగులు, ఉపాధ్యాయులు వేధించడం మానుకోవాలి

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను మోసం చేసిన వైసిపి ప్రభుత్వం

మాట తప్పిన ప్రభుత్వానికి పాలించే అర్హత ఎక్కడిది- కడప ఆర్డీవో కార్యాలయం ఎదుట సీపీఐ, సీపీఎం నాయకుల నిరసన ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : ఉద్యోగులు, ఉపాధ్యాయులను మోసం చేయడమే కాకుండా వేధించడమే పనిగా పెట్టుకున్నా వైసిపి ప్రభుత్వానికి పాలించే అర్హత ఎక్కడదని సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు గాలి చంద్ర, చంద్ర శేఖర్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సిపిఐ, సిపిఎం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కడప ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల తమ వేతనాన్ని ఒకటో తేదీన చెల్లించాలనీ అడగడమే నేరము అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశంగా వ్యవహరించడం, నోటీసులు ఇవ్వడం వేధించడం తగదన్న నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే వారం లోపల సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీ నాలుగు సంవత్సరాలుగా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా ఉద్యోగులు,ఉపాధ్యాయుల డిఎ బకాయిలు ఇవ్వాల్సి ఉండగా నెలల తరబడి సంవత్సరాల తరబడి పెండింగ్లో పెట్టడమే కాకుండా ఉద్యోగస్తులకు తెలియకుండానే పిఎఫ్ బకాయిలను ఎట్లా వాడుకున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పెట్టి చాకిరి చేయించుకుంటూ పొరుగు రాష్ట్రాల్లో రెగ్యులరైజ్ చేస్తుంటే మిన్నకుండిపోవడం చూస్తుంటే మడమ తిప్పమని చెప్పి మాట తప్పారని, మడమ తిప్పారని విమర్శించారు. ఉపాధ్యాయులను రకరకాల యాప్‌ల పేరుతో తీవ్రస్థాయిలో ఒత్తిడి పెంచుతున్నారని, దీనివల్ల వారు ఒత్తిడికి లోన్కై చనిపోతున్నారని తెలిపారు. జీతా లూ సకాలంలో ఇవ్వడం లేదని పేర్కొ న్నారు. ప్రైవేటు స్కూల్ టీచర్లకైతే అసలు భద్రతే లేదని పేర్కొన్నారు. ప్రైవేటు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ చట్టం తేవాలని డిమాండు చేశారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికల్లో అధికార వైసిపి నేరుగా జోక్యం చేసుకుని గెలవాలని కిందిస్థాయి ప్రజాప్రతినిధులకు సిఎం స్థాయిలో ఆదేశాలు జారీచేయడం దాని కోసం అడ్డదారులు తొక్కడం సిగ్గుచేటని దుయ్య బట్టారు. సిపిఎస్ రద్దు కోసం పోరాడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులపై తీవ్ర నిర్బంధా న్ని, అణచివేతను ఉపయోగిస్తూ అరెస్టులు, షోకాజ్ నోటీసులతో నిరంతరం బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన కక్ష సాధింపు ధోరణిని విడనాడి సిపిఎస్ రద్దుతో సహా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణం నెరవేర్చాలని, ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులను మానసిక వేధింపులకు గురి చేయటాన్ని తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్,సి. సుబ్రహ్మణ్యం, బషిరున్నిషా, జీ.వేణుగోపాల్, కేసీ.బాదుల్లా, గంగాసురేష్, జిల్లా సమితి సభ్యులు సావంత్ సుధాకర్, మునయ్య, వలరాజు రామ్మోహన్ రెడ్డి, బ్రహ్మం సుబ్బరాయుడు, నాగరాజు, కొండయ్య, సునీల్ సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి నాయకులు మనోహర్, పాపిరెడ్డి, దస్తగిరి రెడ్డి ,చంద్రారెడ్డి, ఓబులేసు, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

మండలిలో సీమవాణి టీడీపీ ఇన్‌ఛార్జి 'భూపేష్'

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర శాసన మండలి లో రాయలసీమ వాణి బలంగా వినిపించేందుకు వీలుగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించుకోవా ల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన శ్రేణులతో కలిసి మండలంలోని పలు ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని మొదటి ప్రాధాన్యత ఓటును రామగోపాల్‌రెడ్డికి కేటాయించాలని అభ్యర్థించారు. ఆర్టీపీపీ, కలమల్ల గ్రామాలలో పట్టభద్రుల ఇళ్లవద్దకు వెళ్లి ఓటర్లతో చర్చించారు. ఇళ్ల వద్ద లేని ఓటర్లతో చరవాణి ద్వారా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఎర్రగుంట్లలో:** తెలుగుదేశం పార్టీ బీసీసెల్ నాయకులు సుంకర నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పోతుల అన్నవరంతో కలిసి ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు ఓటర్లను నేరుగా కలుసుకొని భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గెలుపుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆధునిక భారత చరిత్రలో ధృవతార సావిత్రీబాయిపూలే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మార్చి 10వ తేదీన శ్రీమతి సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని బి.సి. సంక్షేమ వేదిక కార్యాలయంలో వారి చిత్రపటానికి రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండ రామ్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు పీర్ల గంగాధర్ యాదవ్, కడపజిల్లా బిసి నేతలు చిట్టిబోయిన సుబ్బారాయుడు యాదవ్, గంగాధర్ యాదవ్, గిరి చరణ్, నరసన్న తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి.సి. సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండ రామ్ మాట్లాడుతూ స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి. స్త్రీ, పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కు అని, అందుకే అందరూ చదవాలి అందరూ సమానంగా బ్రతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రి బాయి. నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత గొప్పదన్నారు. యావత్ భారతదేశ మహిళా లోకానికి సావిత్రీబాయి పూలే స్ఫూర్తి దాయకం. ఆమె జీవితాన్ని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని అన్నిరంగాల్లో రాణించాలన్నారు. మహిళలను గౌరవిస్తూ వారి ఉన్నతికి కృషి చేయడమే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అన్నారు.

మహాభారతంలో జీవిత పాఠాలు ఎన్నో ఉన్నాయి

విశాలాంధ్ర-అట్లూరు : మహాభారతంలో జీవిత పాఠాలు ఎన్నో ఉన్నాయని రైల్వేకోడూరు వెంకటరెడ్డిపల్లె గ్రామంలో ఉన్న శ్రీ పోతు లూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమ ఉపన్యాసకుడు శంకరానందగిరి స్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డిపల్లె ఐఓసి పెట్రోల్ బంకు యజమాని చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపన్యాసకుడు శంకరానందగిరి స్వామి ప్రసంగిస్తూ మహాభారతం కథ ధర్మానికి అధర్మానికి జరిగిన పోరాటమని తెలిపారు. మహాభారతంలోని పలు అంశాలను ఆయన భక్తులకు క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా వివరిస్తూ మధ్యమధ్యలో పిట్టకథలు వేస్తూ భక్తులను ఆహ్లాదపరిచారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు వీఆర్ఓ అబ్బిరెడ్డి, అట్లూరు డీలర్ బోవిళ్ల కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి స్వామి, అంగడి పుల్లయ్య, మస్తాన్, పుడమేకల పుల్లయ్య, పెట్రోల్ బంకు సూపర్‌వైజర్ సాంబశివారెడ్డి, కడప కొత్తమద్ది పవన్‌కుమార్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఇళ్ల నిర్మాణంపై మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి సమీక్షిం చారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్దిదారులు చెల్లించాల్సిన రూ.35వేల విషయమై ఆయన చర్చించారు. ఇంటి నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేసేందుకు లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. లబ్దిదారులను గుర్తించి వాలంటరీల చేత కచ్చితంగా రూ.35వేలు చెల్లించేలా కృషి చేయాలని సూచించారు. ఇందుకు నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సెక్రటరీలు,ఆర్‌పిలు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలతో పాటు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి కోసం పోరాటం చేసేందుకు, అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నించేందుకు విద్యావంతులందరు ఆలోచించి ప్రధాని మోడి బలపరిచిన అభ్యర్థిత్వాన్ని ఎన్నుకొని రాయలసీమ అభివృద్ధికి నాంది పలకాలన్నారు. రాష్ట్రంలో బీజేపీ పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. మఠం అభివృద్ధికి బీజేపీ కృషి చేస్తుందని అన్నారు. అంతకు ముందు వారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం, జగన్మాత ఈశ్వరి దేవి మఠం ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల యాజమాన్యం వారికి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిశంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీను, మఠం బీజేపీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి, ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో భద్రతకు ప్రాధాన్యత

ఆర్టీపీపీలో ముగిసిన భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పరిశ్రమల్లో ఉద్యోగ, కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పరిశ్రమ చీఫ్ ఇంజనీర్ మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తిని ఘనంగా సన్మానించారు. వారం రోజుల పాటు జరిగిన కార్యక్రమాలలో నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు సీఈ మురళీకృష్ణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అంతకు ముందు డీఏవీ పాఠశాల విద్యార్థులు ప్రార్థన, నృత్యం, కరాటే వంటి విన్యాసాలను ప్రద ర్శించి ఆకట్టుకున్నారు. అలాగే ఆర్టీపీపీ ఉద్యోగి రవిచంద్రారెడ్డి ప్రమాదాలపై చక్కటి నాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నియమ నిబంధనల మేరకు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ పక్షాన ఎన్.సిద్దయ్య, దేవేంద్రనాయక్, సోమశేఖర్‌రెడ్డి, వెంకట్రావు, రమణారావు, రామకృష్ణ, సంతోష్‌కుమార్, సాంబశివరావుతో పాటు డీఏవీ పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓట్ల కోసం బిజెపి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర- కాశినాయన : ఈనెల 13వ తేదీన జరగబోవు పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థి అయినటువంటి శ్రీ నగరూరు రాఘవేంద్రకి మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ బిజెపి కాశినాయన మండల అధ్యక్షుడు బుసిరెడ్డి నారాయణరెడ్డి, భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుసిరెడ్డి మనోహర్ ఆధ్వర్యంలో కాశినాయన మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఎమ్మార్వో ఆఫీస్ గ్రామ సచివాలయలలో గ్రామాల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువత ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండర్ ని ప్రకటిస్తామని మాట ఇచ్చి.. అమలు చేయకుండా యువతను మోసం చేసినందుకు ఈ అధికార పార్టీకి ఓటు వేయాలా?ఓటు అడిగే హక్కు అధికార పార్టీకి లేదు.?కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయకుండా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి ... మీ ఓటు అనే ఆయుధంతో సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

13వ సారి రక్తదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవికుమార్ 13వ సారి రక్తదానం చేసినట్లు ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఉమర్ తెలిపారు. ప్రొద్దుటూరులోని జిల్లా ఆసుపత్రిలో ముబీనా అనే మహిళా రక్తహీనతతో బాధపడుతుంటే ఆమె బంధువులు తమ ఫౌండేషన్‌కు సంప్రదించారని తాను వెంటనే రవికుమార్‌తో రక్తదానం చేయించినట్లు తెలిపారు. తాను అడిగిన వెంటనే ముందుకు వచ్చి రక్తదానం చేసిన రవికమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఉమర్ మాట్లాడుతూ రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని, ఆపదలో ఉన్న వారికి రక్తదానంతో వారి ప్రాణాలను కాపాడిన వారం అవుతామని అన్నారు. మూడు నెలలకు ఒక సారి రక్తదానం చేయవచ్చునని అన్నారు. రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తకణాల ఉత్పత్తి జరుగుతుందని తద్వారా కొత్త రక్తం పుడుతుందని, ఆరోగ్యాన్ని కాపాడటంలో రక్తకణాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి వ్యక్తి రక్తదానం చేసే గుణాన్ని ఏర్పరచుకోవాలన్నారు. రక్తదానం చేయువారు మరియు అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాలి అనే వారు 8074033598 తన నంబరుకు సంప్రదించాలని ఉమర్ పేర్కొన్నారు.

వైసిపికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే అర్హత లేదు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఇంటింటి ప్రచారం నేడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక అర్హత లేదని గతంలో శాసనమండలి వ్యవస్థ దండగాని దాన్ని రద్దు చేయాలని తీర్మానం చేసి నేడు మళ్ళీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పోటీ చేసి అక్రమాలకు పాల్పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, మండల ప్రధాన కార్యదర్శి పేరూరు కొండయ్య, బిజెపి నాయకులు తోట నగేష్, జీ.కే నాగరాజు, నరసింహులు, కిరణ్, రామయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలకు నైపుణ్యాలపై శిక్షణ

విశాలాంధ్ర- జమ్మలమడుగు : ప్రోగ్రెస్సివ్ అలయన్స్ ఫర్ వాలంటరీ ఇనిషియేటివ్ ఎన్జీవో అధ్వర్యంలో జమ్మల మడుగులోని సాయి పరమేశ్వర డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పొందేందుకు అవసరమైన నైపుణ్యాల పైన మరియు లక్ష్య సాధన మార్గాల పైన వర్కుషాప్ నిర్వహించారు. ఈ వర్కుషాప్ లో విద్యార్థులకు వారి ఉన్నతమైన భవిష్యత్తు కొరకు ఎటువంటి లక్ష్యాలను నిర్దేశించుకోవాలి, అందుకొరకు ఎటువంటి ఆలోచనా విధానాన్ని కలిగి ఉండాలి, ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలను పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థి దశలోనే పెంపొందించు కోవడం వలన కలిగే ఉపయోగాల పైన అనుభవ పూర్వకమైన అవగాహనను కలిగించారు. విద్యార్థులు ఉత్సహంగా కృత్యాలలో పాల్గొని వారి అభిప్రాయాలను ప్రెసెంటేషన్ చేసారు. ఈ వర్కుషాప్ లో రిసోర్స్ పర్సన్స్ యువత తమ భవిష్యత్తు కొరకు ఏది ముఖ్య మైనది మరియు ఏది నిరుపయోగ మైనది అని గుర్తించే అంశాలను సులువైన సూత్రాల ద్వారా మరియు వీడియో ప్రదర్శన ద్వారా తెలియజేసారు. పవి ఎన్జీవో ఫౌండర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జమ్మలమడుగు ప్రాంతములో యువతకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యముగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము అని దీనికి కొనసాగింపుగా యువత నైపుణ్య శిక్షణకు మరిన్ని అవకాశాలను కలిగించేందుకు యూత్ ఎంగేజిమెంట్ రిసోర్స్ సెంటర్ ను ప్రారంభించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలియజేసారు. కళాశాల కరెస్పాండంట్ పాల నాగేశ్వరెడ్డి మాట్లాడుతూ పవి ఎన్జీవో వారు నిర్వహించిన ఈ వర్కుషాప్ విద్యార్థులకు తరువాతి దశలో ఉపాధి అవకాశాలను పొందడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని అభిప్రాయపడ్డారు.

అయ్యప్పస్వామి విగ్రహమహోత్సవం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో పురవీధుల గుండా అయ్యప్ప స్వామి విగ్రహాలను ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక హనుమాన్ జంక్షన్ సమీపంలో ఎస్టీయు రాష్ట్ర నాయకుడు నరసిం హారెడ్డి ఇటీవల నూతనంగా అయ్యప్ప స్వామి దేవస్థానంను నిర్మించారు. అయ్యప్ప స్వామి దేవస్థానం ప్రారంభం చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం పాత శివాలయం నుండి పురవీధుల గుండా అయ్యప్ప స్వామి విగ్రహంతో పాటు దేవతా విగ్రహాలను గ్రామోత్సవంగా తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి కూడ గ్రామోత్సవంలో ప్రాల్గోన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు చేసి విగ్రహా ప్రతిష్ట చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామోత్సవంలో చెక్క భజన చేపట్టడంతో పలువురిని ఆకట్టుకుంది. అలాగే ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: శాసనమండలి ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని మండ లంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, మఠం టౌన్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పి.నాగరాజు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కత్తి నరసింహారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలపించాలన్నారు. విలువలకు కట్టుబడి పీడీఎఫ్ ఉమ్మడి రాష్ట్ర కాలంలో పనిచేస్తున్నారన్నారు. పీడీఎఫ్ ఎమ్మెల్సీ డా.కె. నాగేశ్వర్ తమ సంఘం గౌరవాధ్యక్షులుగా సేవలందించారని అన్నారు. వీరు ఉద్యోగులుగా, సంఘం నాయకులుగా రాజీ పడకుండా లొంగుబాటు ధోరణులు లేకుండా, ఉద్యోగ, ఉపాధ్యాయులకు తమ సేవలుఅందిం చారన్నారు. పీడీఎఫ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్న అభ్యర్థులకు జేఏసీ సంపూర్ణ మద్దతు తెలుపుతోందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేష్ కాలం నుండి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంపు, పీఎఫ్ అమలు, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్‌లు, ఎక్స్‌గ్రేషియా సాధించుకోవడం, రెగ్యులర్ పోస్టుల సాధణ పీడీఎఫ్ ఎమ్మెల్సీలు తోడ్పడు తారని గుర్తుచేశారు. అందువల్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎద్దురాహుల్, ఎర్రంపల్లి అజయ్, రమేష్ పాల్గొన్నారు.

వైసిపి నాయకులు విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-కాశినాయన : మండలం ఇటుగుల్లపాడు, సావిశెట్టిపల్లి, గ్రామ పంచాయతీలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపిం చాలని వైస్సార్సీపి కాశినాయన మండల కన్వీనర్ నల్లేరు విశ్వనాథ రెడ్డి, జడ్పీటీసీ సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ శేషయ్య, వైస్సార్సీపి నాయ కులు ఆదినారాయణ రెడ్డి, బాలయ్య, శివరామిరెడ్డి, నాగార్జున, రఘు రామిరెడ్డి, రమేష్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, అక్కంపేట రమణారెడ్డి, గంగనపల్లి ప్రభాకర్ రెడ్డి, గురుబ్రహ్మం, కోడిగుడ్లపాడు ప్రభాకర్ రెడ్డి, బండి రఘురామిరెడ్డి, సర్పంచ్ ప్రసాద్, రామసుబ్బారెడ్డి, రామచంద్రరెడ్డిలు పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. అందరూ మీ అడుగుజాడల్లో నడిచి ఓటు వేస్తామని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు: ఆర్డీఓ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఈ నెల 13వ తేదీన జరగనున్న పట్టబద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. క్రింది స్థాయి అధికారులకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లు, అవాంతరాలు జరగకుండా ఏర్పాట్లు చేశామ ని వివరించారు. అనంతరం ఆయన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉద్దేశించిన మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించారు. భోజన నిర్వాహకులతో కొద్దిసేపు మాట్లాడారు. భోజనం నాణ్యత విషయంలో నిబంధనలను పాటించడం ద్వారా విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందిం చాలని సూచించారు. తదనంతరం ఆర్డీఓ ఇక్కడి విద్యార్థినీలతో మాట్లాడి ఇక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరు చక్కగా చదువుకొని భవిష్యత్‌లో ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. కాగా ఆర్డీఓ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

దొంగ ఓట్లతో గెలవాలని చూడడం అవివేకం: తులసిరెడ్డి

విశాలాంధ్ర- వేంపల్లె: వైసీపీ నాయకులు బరితెగించి దొంగ ఓట్లతో, నోట్ల కట్టలతో బరితెగించి అప్రజాస్వామిక పద్ధతిలో గెలవాలని ప్రయత్నించడం దురదృష్టకరమని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఒకే వ్యక్తికి 11 మంది తండ్రులు వుండడంతో పాటు ఒకే మహిళకు 18 మంది భర్తలు ఉండడం శోచనీయం అన్నారు. కలిమాయనా లేక కాలమహిమనా, లేక జగన్ మాయనా అంటూ ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బోగస్ ఓట్ల నమోదు కోసం చేసిన జగన్ మాయకు ఇది నిదర్శనమన్నారు. తిరుపతిలోని 221 పోలింగ్ బూతు పరిధిలో 6-9-57-354 ఇంటి నెంబర్ లో మణి అనే పేరు మీద 11 ఓట్లు ఉండడంతో పాటు తండ్రి పేరు వేరుగా ఉందని తెలిపారు. ఇది జగన్ మాయ కాగా మరేమంటరాని ప్రశ్నించారు. అలాగే ఒకే మహిళ పేరుతో 18 ఓట్లు ఉన్నాయని కాని భర్త పేరు వేరుగా పెట్టి దొంగ ఓట్లు ఎక్కించడం సిగ్గు చేటు అన్నారు. చదివింది 10వతరగతి అయితే పట్టభద్రుల ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కావడం దుర్మార్గం అన్నారు. వైకాపా ప్రభుత్వం అప్రజాస్వామికంగా గెలుపొందాలని ఓట్లు నమోదులో బరి తేగించడం సిగ్గు చేటని తులసిరెడ్డి ఘాటుగా విమర్శించారు. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తులసిరెడ్డి హెచ్చరించారు.

వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని ఇరికించే కుట్ర



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డిని ఇరికించే కుట్ర జరుగుతోంది అని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అనుమానం వ్యక్తం చేశారు. శుక్రవారం మారుతినగర్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ అప్పుడు వారిగా మారిన దస్తగిరి ఎవరి పేరు చెబితే వారిని సిబిఐ చార్జిషీట్లో పెట్టి విచారణకు పిలవడం సరికాదన్నారు. వివేక హత్య కేసులో ఎ4 గా ఉన్న అతని ఇప్పటివరకు సిబిఐ ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దస్తగిరి ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా సిబిఐ వ్యతిరేకించడం లేదన్నారు. వివేకాను గొడ్డలితో అతికిరాతకంగా చంపినట్లు అంగీకరించిన దస్తగిరిని స్వేచ్ఛగా వదిలేయడం దారుణం అన్నారు. నిందితుడు దస్తగిరి డబ్బులకు గాని ఒక రకమైన ఇమేజ్ను పెంచుకునేందుకే ప్రముఖ వ్యక్తుల పేర్లు చెబితే వారిని కూడా సిబిఐ విచారణ చేస్తుందా... ఇలా చేస్తే సమాజం హర్షిస్తుందా అని ప్రశ్నించారు. మాటిమాటికి ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డిని విచారణకు పిలిచి, ఏదో జరుగుతుందని ప్రజలు అనుమానం కలిగించాలని చూడటం న్యాయం కాదన్నారు. ఎంపీకి వ్యతిరేకంగా ఎలాంటి సాక్షాలు లేకపోయినా విచారణ పేరిట వేధించి, ఆయన రాజకీయ భవిష్యత్ ను నాశనం చేయాలనే కుట్ర కనిపిస్తోందన్నారు. సిబిఐ విచారణను బీజేపీలోని టీడీపీ కోవర్టులు ప్రభావితం చేస్తున్నట్లు ప్రజల్లో బలమైన ఆరోపణలున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా సిబిఐ వాస్తవాలను వెలికి తీయాలనీ ఆయన కోరారు.

నాగార్జున మోడల్ స్కూల్ యాజమాన్య కృషి అభినందనీయం: కమలాపురం ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నాగార్జున మోడల్ స్కూల్ యాజమాన్య కృషి అభినందనీయమని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాగార్జున మోడల్ స్కూల్ రామరాజు పల్లె బ్రాంచ్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వనాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విద్యాసంస్థలలో కెల్లా నాగార్జున మోడల్ స్కూల్ కు ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పారు. ఎంతోమంది డాక్టర్లు ఇంజనీర్లు శాస్త్రవేత్తలను సమాజానికి అందజేసిందని కొనియాడారు. ఉత్తమ విద్యను అందజేయడం వల్లే రెండవ బ్రాంచ్ ప్రారంభించారని చెప్పారు. వైవీయూ ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి శాస్త్రవేత్తలు కావాలని పిలుపునిచ్చారు. దేశానికి శాస్త్రవేత్తల అవసరం ఉందని పేర్కొన్నారు. స్కూలు విద్యాసంస్థల చైర్మన్ ఎం. శివ శంకర్ రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థుల విద్యా వికాసంతో పాటు సమాజ వికాసానికి అవసరమైన వసతులు కల్పిస్తూ ఎప్పటికప్పుడు అత్యాధునిక బోధనా పద్ధతులను అవలంబిస్తున్నామని తెలిపారు. పోటీ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలని విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ప్రీ ప్రైమరీ స్కూల్ కిండర్ గార్డెన్ పూర్తి చేసుకున్న చిన్నారులకు కాన్వకేషన్ పట్టాలు అందజేశారు. వివిధ పోటీలలో ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమం లో వైవీయూ ప్రొఫెసర్ పుత్త పద్మ, స్కూలు డీన్ కులాయప్ప, ప్రిన్సిపల్ కృష్ణవేణి, వీర శివ, బోధన బోధన సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : పదవ తరగతి పరీక్షలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని.. జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీసీ హాలులో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన కోసం.. మండల విద్యాశాఖ అధికారులతో పాటు రెవెన్యూ, పోలీసు, మెడికల్, రవాణా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 28,380 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నా రన్నారు. ఈ పబ్లిక్ పరీక్షలు మూడవ తేదీ నుండి 18వ తేదీ వరకు 146 పరీక్ష కేంద్రాలలో జరగనున్నాయని తెలిపారు. ఈ సంవత్సరం జరిగే పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులకు ఇచ్చే ప్రశ్న పత్రావళిలో ఏడు అంకెలతో కూడిన సీరియల్ నెంబర్‌ను ముద్రించి ఇవ్వడం జరుగుతుందన్నారు. దీంతో ఆ ప్రశ్న పత్రం ఆ పరీక్ష కేంద్రంలోని ప్రతి విద్యార్థికి ఇచ్చే ప్రశ్నాపత్రాలు ఏ పరీక్షా కేంద్రానికి ఇవ్వడం జరిగింది అదే విధంగా ఏ విద్యార్థికి ఇవ్వడం జరిగింది అనేది తెలుస్తుందన్నారు. పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్మెంటల్ ఆఫీసర్స్, ఎగ్జామినేషన్ ఇన్విజిలేటర్.. ఏ ఒక్కరికీ కూడా పరీక్ష కేంద్రంలో మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి దేవరాజు, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ ఏ. ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీ చింతల మృతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మాజీ జడ్పీటీసీ సభ్యులు చింతల చెంద్రాయుడు శుక్రవారం కన్నుమూశారు. వయోభారంతో ఆయన స్వర్గస్తులైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా చెంద్రాయుడు ఓ పర్యాయం జడ్పీటీసీ సభ్యులుగా ప్రజలకు సేవలందించారు. మాజీ మంత్రి డా.ఎం.వి. మైసూరారెడ్డి అనుచరుడిగా గుర్తింపు పొందిన చెంద్రాయుడు మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈయన అంత్యక్రియలు శనివారం స్థానిక హిందు స్మశానవాటికలో నిర్వహించనున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణ, మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్‌కో ఏడీఈ నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమయంలో 33/11 విద్యుత్ కేంద్రంలో మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతుందని వివరించారు. అనంతరం సరఫరాను పునరుద్దరిస్తామన్నారు.

29, 30వ డివిజన్‌లలో ప్రచారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మొహిద్దీన్ సాబ్, తెలుగుయువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, జియాఉద్దీన్ తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షులు మహమ్మద్ షా,మైనారిటీ నాయకులు సయ్యద్ నాయబ్ ఆధ్వర్యంలో కడప నగరంలోని 29, 30 వ డివిజన్ లలోని పట్టభద్రులను కలసి తెలుగుదేశం పార్టీ తరుపున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి మార్చి 13 న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అక్బర్‌హుసేన్‌ను గెలిపించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: ఆమ్‌ఆద్మీపార్టీ బలపరచి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి అభ్యర్థి అక్బర్ హుసేన్‌ను గెలిపించాలని ఏఏపీ నాయకులు రహం తుల్లా, మహ్మద్ గౌస్, పీరూబాషాలు కోరారు. ఆ మేరకు వేం పల్లెలో శుక్రవారం కరపత్రాలు పంచుతూ మండలి ఎన్నికల్లో హుసేన్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు.

కోడి పందెంరాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర - కమలాపురం : మండలం పరిధిలోని పెద్ద చెప్పలి గ్రామ సమీపంలో కోడిపందెం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్ఐ చిన్నపెద్దయ్య తెలిపారు. సమాచారం రాబడిన వెంటనే ఆ ప్రదేశానికి సిబ్బందితో వెళ్లి కోడి పందాలు నిర్వహిస్తున్న నిర్వాహకులతో పాటు వారి వద్ద నుండి రూ.1,500 నగదు ఐదు పందెం కోళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన పోలీసులు తెలిపారు.

బాలికావిద్యను ప్రోత్సాహించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని స్థానిక చెమ్ముమియాపేట జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కెనరాబ్యాంకు శంకరాపురం వారి సౌజన్యంతో ప్రతిభావంతులైన ఆరుగురు విద్యార్థినులకు కెనరా విద్యాజ్యోతి పథకం కింద ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి బ్యాంకు చీఫ్ మేనేజర్ క్రిష్ణప్రసాద్ మాట్లాడుతూ బాలికా విద్యను అందరూ ప్రోత్సాహించాలని అపుడే వందశాతం అక్షరాస్యత సాధ్యం అన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా బ్యాంకు విద్య తదితర విభాగాలలో పాలు పంచుకోవడం సంతోషం అన్నారు. అతిథిగా విచ్చేసిన విద్యాశాఖ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గునిశెట్టి శ్రీనివాసులు అందరికీ ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. హెడ్మాస్టర్ మేరీ, బ్యాంకు సిబ్బంది నరసింహ, పవన్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయునులు పాల్గొన్నారు. పిల్లలందరికీ బిస్కెట్లు పంపిణీ చేశారు.

సీబీఐ ఏకపక్షంగా విచారణ చేస్తోంది

వైసీపీ జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని వైఎస్సార్సీపీ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు వారి క్యాంపు కార్యాలయం నందు పత్రికా సమావేశంలో కడప నగర మేయర్ వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు మాట్లాడుతూ మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ ఏకపక్షంగా విచారణ చేస్తోందన్నారు. అప్రూవర్ పేరుతో దస్తగిరికి మద్దతు ఇస్తూ, బెయిలుపై బయట తిరుగుతున్నాడు. కేవలం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని ఇరికించేందుకు సీబీఐ కుట్ర చేస్తోందన్నారు. విచారణ ను వీడియో రూపంగా, న్యాయవాది సమక్షంలో చేయాలని మాత్రమే ఎంపీ కోరారు. దీనిపై కూడా ఎల్లో మీడియా దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉంది. అభూత కల్పనలు ప్రచురితం చేయడం, లేనివి ఉన్నట్లు, ఉన్నవి లేనట్లు ప్రసారాలు చేయడం బాధాకరమన్నారు. విచారణ కు ఎంపీ వైఎస్ అవినాష్ ఇతర కుటుంబ సభ్యులు పూర్తి సహకారం అందిస్తున్నారు. ఒకరికి సహాయం చేసే గుణం వైఎస్ కుటుంబానిది, అంతే కాని విచారణ తప్పించుకుని తిరగడం లేదన్నారు. సీబీఐ అంటే మంచి నమ్మకం ఉంది.. అలాంటి మంచి నమ్మకం కోల్పోకుండా విచారణ చేయాలి.ఒక్క అపద్దాన్ని పదే పదే నిజం అని చెప్పడం ప్రసారాలు చేయడం ఏంటి అన్నారు. ఈ సమావేశంలో పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కల్లూరు నాగేంద్రరెడ్డి, కార్పొరేటర్లు - డివిజన్ ఇంచార్జిలు, నాయకులు కిరణ్ మల్లికార్జున, ఎల్లారెడ్డి, ఆర్వి రమణ తదితరులు పాల్గొన్నారు.

కత్తి నరసింహారెడ్డి, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఆర్‌సిపి మద్దతు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాయలసీమలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో గత నాలుగు సంవత్సరాల నుండి రాయలసీమ ప్రజలను రాయల సీమ అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోని అధికార పార్టీకి చెందిన వారిని ఓడించాలని ప్రతిపక్ష ఇతరులను గెలిపించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు. శుక్రవారం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల వైసిపి పాలనలో రాయలసీమకు చేసిందేమీ లేదని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యలను పరిష్కరించకుండా కుట్ర పూరితమైన నిర్బంధ చట్టాలు తెచ్చి ఏ ఒక్క ఉద్యోగి, కార్మికుడు సంతృప్తి పడిన సందర్భాలే లేవని ఉద్యమాలని సహించే పరిస్థితి లేదని వారిని అణచివేసే ప్రయత్నం విజయవంతంగా చేశారని సమస్యలను పరిష్కరించడంలో అభివృద్ధి చేయడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాయలసీమ పశ్చిమ నియోజకవర్గంలో గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం బలపరుస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని, ఉపాధ్యాయ ఎస్ టి యు ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీలు బలపరుస్తున్న కత్తి నరసింహారెడ్డిని గెలిపించాలని రాయలసీమలోని ఉద్యోగ ఉపాధ్యాయ ఓటర్లను రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాద్, తస్లీమ్, రైతు సంఘం నాయకులు ప్రతాపరెడ్డి, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు మందులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం 19ఏళ్లలోపు పిల్లలకు సంబంధించి కడుపులో నులిపురుగుల నివారణకు ఉచితంగా మందులను పంపిణీ చేస్తోందని పురపాలిక కమీషనర్ పగడాల జగన్నాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వైద్య, అంగన్‌వాడీ, శానిటేషన్, ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల, మున్సిపల్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 14వ తేదీ జరగనున్న జాతీయ డివార్మింగ్ డే ను జయప్రదం చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ద్వారా పంపిణీ కానున్న ఆల్బెండాజోల్ మాత్రలను ప్రతి విద్యార్థికి అందించాల్సిన అవస రం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు జ్యోత్స్న, మున్సిపల్ మేనేజర్ పుల్లయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, సూపర్‌వైజర్ ఓబులేసు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుబ్బమ్మ, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

రామగోపాల్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం ఆ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ మేరకు బూత్ నంబరు 73,74 పరిధిలోని అంకాలమ్మపేట, విశ్వభారతివీధి, వెంకటసాయినగర్ ప్రాంతాల్లో పట్టభద్రులను కలుసుకుని శాసన మండలి ఎన్నికలలో రామగోపాల్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, బీసీ సెల్ నాయకుడు మచ్చా శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌చార్జి జవహర్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

డిజిటల్ యుగంలో లింగ సమానత్వం



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8-11) వారోత్సవంలో భాగంగా, కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో నేడు కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్, ఉమెన్ ప్రొటెక్షన్ జెండర్ ఈక్విటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కళాశాల సమావేశ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన రచయిత, కవయిత్రి, గిన్నిస్ బుక్ అవార్డు గ్రహీత డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో ఇన్నోవేషన్ టెక్నాలజీ ఫర్ లింగ సమానత్వం అనే థీమ్ పై మహిళలు నేటి సమాజంలో సాధికారత, సాంకేతిక మార్పు, విద్య, ఉపాధిలో విస్తృతమైన ఆర్థిక సామాజిక అసమానతలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, ప్రధానాచార్యులు డాక్టర్ వీఎస్ఎస్ మూర్తి, హెచ్ ఎస్ డిపార్ట్మెంట్ విభాగాధిపతురాలు డాక్టర్ శ్రీవాణి, ఈసీఈ విభాగాధిపతురాలు డాక్టర్ జి హేమలత, ప్రోగ్రాం సమన్వయకర్తలు డాక్టర్ జి.రాధా, ఎస్.షర్మిలభాను, మహిళా సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర-అట్లూరు : ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డికి మద్దతుగా సమయం దగ్గర పడుతున్న కొద్దీ మండలంలోని ముత్తుకూరు, వేమలూరు, కుంబగిరి, కోనరాచపల్లె, మాడపూరు గ్రామాలలో సచివాలయాల మండల కన్వీనర్ (మన్యంవారిపల్లె ఉపసర్పంచ్) గంగిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ మండల నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ బలపరిచిన అభ్యర్థులకు ఆయా గ్రామాల్లోని పట్టభద్రుల, ఉపాధ్యాయులఓటర్లను కలిసి వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. ఇతర ప్రాంతాలలో ఉన్న ఓటర్లు ఎన్నికల సమయానికి ఆయా గ్రామాలకు రప్పించే విధంగా మండల నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆయన యువతను ఓటర్లను ఆకట్టుకోవడంలో ఆయనకు సాటి ఎవరు లేరు. మండల ప్రజానీకానికి యువతకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగావకాశాలు కల్పించడమే కాక నాడునేడు కింద పాఠశాలలకు ఎంతో కృషి చేశారని యువతను ఓటర్లను ఆకట్టుకోవడంలో రెడ్డయ్య సిద్ధహస్తుడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫారెస్టు డైరెక్టర్ రొండా మల్లికార్జునరెడ్డి, గోపిరెడ్డి స్కూల్ కరస్పాండెంట్, పొన్నపోలు బ్రహ్మానందరెడ్డి, మండల వైసీపీ నాయకులు, ముత్తుకూరు సర్పంచ్ శ్యామ్, వేములూరు వైస్ సర్పంచ్ మునెయ్య, వేమలూరు మాజీ సర్పంచ్ రమణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ న్యాయమైన కోర్కెలు పరిష్కరించండి

విశాలాంధ్ర-కడప : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం, గుంటూరు వారి సూచనల మేరకు శుక్రవారం జిల్లా పెన్షనర్స్ సంఘ ప్రధాన కార్యదర్శి రామమూర్తి నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ రాధాకృష్ణల నేతృత్వంలో ఉపముఖ్యమంత్రి అంజాద్‌భాషని కడప మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ సురేష్ బాబు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డిలను కలసి పెన్షనర్స్‌కు సంబంధించిన న్యాయమైన డిమాండ్స్‌ను సత్వరమే పరిష్కరించునట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి, మీ వంతు సహకారాన్ని అందించి, విశ్రాంత ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. కాగా ప్రజాప్రతినిధులు త్వరలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో మీ డిమాండ్స్‌ను చర్చించి పరిష్కరించుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి బలయల్లారెడ్డి, ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు, సత్యరాజు, రెడ్డెయ్య, శంకరయ్య, వెంకటసుబ్బయ్య, ప్రభాకర్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డికి ప్రాధాన్యత ఇవ్వండి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 49వ డివిజన్లోని విజయదుర్గ కాలనీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ ఆలంఖాన్ పల్లి లక్ష్మిరెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుధాకర్ మాజీ పాలకొండ రాయ స్వామి దేవస్థానం చైర్మన్ ఓబుల్ రెడ్డిలు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలిపిస్తే మన సమస్యల పట్ల అవగాహన పరిష్కరించే కొరకు పోరాడి, సీమ సమస్యల పట్ల మండలంలో పోరాడే వ్యక్తి అన్నారు. గత మూడు సంవత్సరాలుగా వైసీపీ పాలనలో ఉద్యోగులు నిరుద్యోగులు అసంతృప్తితో ఉన్నార న్నారు. ఇటువంటి సమయంలో పట్టభద్రుల ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్వ వైభవం పరిపాలన వస్తుందని ప్రతి ఓటర్కు వివరించారు. మీ మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అయిన భూమిరెడ్డి రామ్ గోపాల్‌రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్దుల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఓబుల్, మాజీ సర్పంచ్ వెంకటేష్, రాజశేఖర్, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధజ లోని ప్రభుత్వ కళాశాల లో, పాఠ శాలలో ఉపాధ్యా యులను కలిసి వైకాపా బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని జడ్పీటీసీ ముత్యాల రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్, సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, సర్పంచ్ రామయ్యతో పాటు పలువురు వైకాపా నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని ప్రతి ఒక్కరు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్నారు. గ్రాడ్యుయేట్ విధ్యార్థులకు కోరడం జరిగిందని అన్నారు. అనంతరం పాఠశాల సిబ్బందితో ఎన్నికలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ రాజా నాయుడు, సచివాలయం కన్వీనర్లు, జోగయ్య, మన్యం శంకర్‌రెడ్డి, పాలరామిరెడ్డి, ముత్యాల రామచంద్రారెడ్డి, తిప్పన నాగార్జున నాయుడు పాల్గొన్నారు.

డ్రై డేని పాటించాలి

విశాలాంధ్ర-సిద్దవటం : ప్రతి ఒక్కరూ ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు కుట్టకుండా రాత్రి పూట ప్రతి ఒక్కరూ దోమ తెరలను వాడాలన్నారు. డెంగ్యూ జర్వరాలపై, లార్వాపై ప్రజలకు అవగాహన కల్పించారు. తమ సిబ్బందితో గ్రామంలో ఇంటింటా తిరిగి లార్వా సర్వే చేశామన్నారు. మురుగు నీరు నిల్వవున్న ప్రదేశాల్లో, చాలా కాలంగా నీరు నిల్వ ఉన్న డ్రమ్ముల్లో, కుండల్లో వున్న నీటిలో లార్వా ఉత్పత్తి గాకుండా అబెట్ ద్రావణాన్ని పిచికారి చేశామన్నారు. వారానికి ఒక్కసారి తొట్లు, కుండలు. బానలు శుభ్రం చేసుకోవాలని వారికి అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పీ లోకేశ్వరి, ఏఎన్ఎం లక్షుమ్మ, ఆశావర్కర్లు ఓబులమ్మ, పద్మావతి, భారతి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా లోకానికి ఆదర్శం సావిత్రిబాయిపూలే

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విద్యార్థిని మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే ఆదర్శమని పిఓడబ్ల్యు, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో 126వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శమని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు పేర్కొన్నారు. 126వ వర్ధంతి పురస్కరించుకొని నగరంలోని నబీకోటలోని బ్లూబెల్స్ పాఠశాలలో పిఓడబ్ల్యు, పిడియస్ యు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళిర్పించారు. బ్లూబెల్స్ పాఠశాల హెడ్మాస్టర్ అమరావతి, బ్లూబెల్స్ పాఠశాల ఇన్చార్జ్ రాణి...మాట్లాడుతూ విద్యార్థినిలు ఆధునిక భారతదేశ చరిత్రలో అయినటువంటి సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకోవాలని దేశంలో మొదటిసారిగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేసి ఉపాధ్యాయురాలుగా బోధన కొనసాగించడంతో పాటు స్త్రీల హక్కుల కోసం పోరాటం చేసిన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు మీనాక్షి,బ్లూబెల్స్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, షాహతాజ్, శ్రావణి, నావల్, సుజాత, సావిత్రి, పిడియస్‌యు అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ పాల్గొన్నారు.

రూ.66వేల ఆర్థికసాయం

విశాలాంధ్ర-వేముల: వేముల మండలం కనంకిందకొట్టాలకు చెందిన రామాంజనేయులు కుటుంబానికి రూ.66వేల ఆర్థికసా యం అం దించారు. రామాంజనేయులు యురేనియం ప్రాజెక్టులో ఎస్ఎమ్ఎస్ కంపెనీ కింద కార్మికుడిగా పనిచేస్తున్నారు. అయితే విధివశాత్తూ గత 10వ తేదీ కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ నేపథ్యంలో కార్మిక సోదరులు పోగుచేసిన రూ.66వేల మొత్తా న్ని శుక్రవారం సర్పంచు రంగనాథం ఆధ్వర్యంలో ఎస్ఎమ్ఎస్ కంపెనీ సీవీఓ ఖలీల్ సౌదాగర్ చేతుల మీదుగా మృతుడి భార్యకు అందజేశారు. ఈ నగదు మొత్తంతో పాటు ఏడాదికి సరిపడు నిత్యావసర సరుకులను కూడా పంపిణీ చేశారు. ఖలీల్ సౌదాగర్ మాట్లాడుతూ కార్మిక కుంటాలకు సాయం అందజేయడంలో ఎస్ఎస్ఎమ్ కంపెనీ ముందుంటుందన్నారు. మృతుడి కుటుంబానికి కంపెనీ తరుపున తమ వంతు సాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. కార్మికుల సంక్షేమమే కంపెనీ ధ్యేయమని ఆయన వెల్లడించారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మండలంలో ప్రభుత్వ సలహా దారు నాగార్జున రెడ్డి గానుగపెంట పంచాయతీ ఎస్‌వి రామాపురం పంచాయతీ చల్లగిరిగల పంచాయతీ సిద్ధవరం పంచాయతీ చిన్న యరసాల పంచాయితీ టేకురుపేట పంచాయతీ పులివీడు పంచాయతీ దమ్మనపల్లి పంచాయతీలలో ఈనెల 13వ తారీఖున జరగబోయే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ టీచర్స్ ఎన్నికల గురించి వైఎస్ఆర్సిపి మద్దతు తెలిపిన గ్రాడ్యుయేషన్ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి కి టీచర్స్ అభ్యర్థి ఎంవి రామచంద్రారెడ్డికి ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు సి. వెంగళరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సి.రాజశేఖర్, గానుగపెంట సర్పంచ్ చిన్న వీరభద్రుడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కళాకా రిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, ఆధునిక భారత దేశంలో కులవ్యవస్థ నిర్మూళనకు, నిమ్నజాతి జాగృతికోసం శ్రమించి అనేక అవమానాలను ఎదురొడ్డి పోరాడిన ధీరురాలు సావిత్రిబాయి పూలే 130వ వర్ధంతి సంధర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో కడప పార్లమెంటరీ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సత్యసాయి సుబ్బరాజు, పార్లమెంటరీ కార్యదర్శి సిద్దయ్య, రాష్ట్ర దేవాంగ సాధికారిక కమిటీ కార్యదర్శి సుబ్బు, నందమూరి యువసేవా సమితి అధ్యక్షుడు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్సీ ఎన్నికల సందర్భంగా వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-సిద్దవటం : ఈనెల 13వ తేదీన జరగనున్న పశ్చిమ రాయలసీయ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించా మని ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్ అధికారి రమేష్ రెడ్డి, వీడియో సర్వేలెన్స్ టీమ్ అధికారి మానస తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సిద్దవటంలోని పోలీసు స్టేషన్ క్రాస్ రోడ్డు వద్ద ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్లను ప్రలోబ పెట్టేందుకు నగదు, మద్యం ఇతర వస్తువులను అక్రమంగా తరలిస్తుంటారని అందుకోసం వాహనాల తనిఖీ చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వీడియోగ్రాఫర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అన్నమయ్య జిల్లా



జె.ఎన్. టి. యు కళాశాల వార్షికోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి జే.ఎన్.టి.యు కళాశాల నందు 10 వ వార్షికోత్సవం సందర్భంగా జే.ఎన్.టి.యు కళాశాల నుండి కలికిరి నాలుగు రోడ్ల కూడలి వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. క్రాస్ రోడ్డు నందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మానవ హారం నిర్మించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వి సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాల స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి అయినట్లు తెలిపారు. ఈ నెల 10 వ తేదీ నుండి 18 వతేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరూ హాజరై తమ జూనియర్ లకు తమ అనుభవాలను విలువైన సలహాలను అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుభాష్, బోధన, భోదనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రామాపురం : మండలము కల్పనాయుని చెరువు గ్రామం మూగిరెడ్డిగారిపల్లెకు చెందిన జనార్ధన రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తిరుపతిలోని ప్రముఖ హాస్పిటలో చికిత్స పొంది అనంతరం ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. కల్పనాయిని చెరువు గ్రామము, మూగిరెడ్డి గారిపల్లెలో జనార్ధన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు,త్వరతగతినా ఆరోగ్య వంతుడవ్వాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి ఆకాంక్షించారు.

యువ గళానికి తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర -రామసముద్రం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం పాదయాత్ర మదనపల్లి నియోజకవర్గంలో కొనసాగు తోంది శుక్రవారం రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌను వారి విజయకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో యువ గళం పాదయాత్రలో పాల్గొనేందుకు మండలం నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే వైకాపా పాలన వల్ల రాష్ట్రం అధోగతి పాలైందని మండిపడ్డారు యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారి ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నారా లోకేష్ ప్రజల కష్టసుఖాలు యువత యొక్క ఆవేదన తెలుసుకొనేందుకు పాదయాత్ర చేపట్టారని తెలిపారు స్వచ్ఛందంగా ప్రజలు యువగళం యాత్రలోపాల్గొనేందుకు ముందుకు వస్తున్నా రని పేర్కొన్నారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీఅధికారం చేపడుతుందని చెప్పారు నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వెళ్లారు

చేనేత రంగానికి పెద్ద పీట: నారా లోకేష్

విశాలాంధ్ర-పీలేరు: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినవెంటనే చేనేత రంగానికి పెద్ద పీట వేస్తున్నట్లు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో చేనేతసంఘులు కు హామీ ఇవ్వడం జరిగిందని జిల్లా చేనేత సంఘం ఉపాధ్యక్షులు,మాజీ వైస్ ఎంపీపీ,పోలిశెట్టి సురేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నారాలోకేష్ తో కలిశారు.చేనేత కార్మికులు దేశంలో 2వ పెద్ద ఉపాధి,రంగం దీనిపై నారా లోకేష్ బాబు పాదయాత్ర లో భాగం గా సబ్సిడిలు ,గృహవసతి, పెన్షన్లు, ఇంకా అనేక రకాలుగాచేనేత కార్మికులను ఆదు కుంటామని తెలిపారని అన్నారు.తమ నియోజకవర్గంలో చేనేత కార్మికుల ఎక్కువ ఉన్నారని వారి బాధలు తెలుసునని నారాలోకేష్ తెలిపారని అన్నారు.

వెన్నపూసకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-నందలూరు :: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రా రెడ్డికి మద్దతుగా నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ జంబు సూర్యనారాయణ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని రెండు మూడు సచివాలయాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా బలపరిచిన అభ్యర్థి వెన్నపూస రవీంద్రా రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్ర ఓటర్లను ఉపాధ్యాయులను అభ్యర్థించారు.. ఓటు ఎలా వేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఓక్ఫ్ బోర్డు మైనార్టీ కార్యదర్శి అమీర్ వైకాపా నాయకులు ఆకేపాటి రమేష్ రెడ్డి, ఆకుల చలపతి, ఎముక దుర్గయ్య, పులి భాస్కరయ్య, పవన్ కుమార్, అస్తవరం సాయికుమార్ నాగేంద్ర రెడ్డి, నామాల శ్రీధర్, శివ, నరసింహులు, శివకుమార్, గంగిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో ఈ నెల 13 న నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేం దుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు రాజకీయ నేతలతో అన్నారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎమ్మెల్సీ ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీల నేతలతో శుక్రవారం కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలోకి అనుమతించేందుకు పోలింగ్ ఏజెంట్లు తప్పనిసరిగా ఒరిజినల్ గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని సూచించారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ మరియు వీడియోగ్రఫీ నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియలో పార్టీలు సంయమనం పాటించాలని, ఎన్నికల సంఘం సూచనలను పాటించాలని ఆయన కోరారు. ఎన్నికల కోసం భారత ఎన్నికల సంఘం పంపిన జంబో బ్యాలెట్ బాక్సుల గురించి పార్టీలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు రాజకీయ నేతలు హాజరయ్యారు.

ఎన్నికల ప్రకటనలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి: ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భం గా.. పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల సైలెంట్ పీరియడ్ లో రాజకీయ ప్రకటనలకు ఎన్నికల అధికారుల అనుమతులు తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. పోలింగ్ ముందస్తు రోజు, పోలింగ్ రోజు (పత్రికల్లో ప్రచురింపబడే రోజు) పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా.. సోషల్ మీడియాలలో ప్రకటనలు ఇవ్వదలచిన వారు.. సదరు ప్రకటన, దరఖాస్తు పై పోటీ చేయు అభ్యర్థి సంతకం చేసి కలెక్టరేట్ లోని ఎంసీఎంసీ కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు ... కమిటీ నుంచి ఖచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. కావున ఎన్నికలో పోటీ చేసే అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి ప్రకటనలు ఇవ్వాలనుకున్న వారు ఎంసీఎంసీ కమిటీచే ముందస్తు అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

సమష్టి కృషితోనే గోమాతలకు రక్షణ

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలో రోడ్లపై ఉన్నటువంటి పశువులు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రజల సమిష్టి కృషితోనే సాధ్యమ వుతుందని గో సంరక్షణ సేవాసమితి ఉపాధ్యక్షు లు, శ్రీకాంత్ స్టూడియో అధినేత వర్ధిబోయిన శ్రీధర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని వజ్రం కళ్యాణమండపం సమీపంలో అనారోగ్యంతో బాధపడుతున్న గోమాతకు పశు వైద్యుల సహకారంతో గో సంరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. ప్లాస్టిక్ పదార్థాలను ఎక్కువగా తినడం వల్ల అనారోగ్యానికి గురైందని వైద్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రోడ్లపై తిరుగుతున్న పశువులకు దాణా లేకపోవడం వల్ల ప్లాస్టిక్ కవర్లను, కాగితాలను ఆహారంగా తీసుకోవడం వల్ల అనారోగ్యాలకు గురి కావడం జరుగుతుం దన్నారు. గోమా తలు ఇంటి వద్దకు వచ్చినప్పుడు మహిళలు అన్నం పెట్టకుండా బెల్లం, సద్దలు, ఆకులు వేయాలన్నారు. హిందూ సంప్రదాయంలో గోమాతలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గో సంరక్షణ సేవా సమితి సభ్యులు శంకర్, రవిచంద్ర, ఏల్చూరి అశోక్ కుమార్, పశు వైద్యశాల సిబ్బంది బసవరాజు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

విశాలాంధ్ర - సుండుపల్లి : మండలం రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రావాలని ప్రముఖ విద్యావేత్త, రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు ఆదేశానుసారం మాజీ ఎంపీటీసీ మోహన్‌బాబు నాయుడు, శివరామ నాయుడు, చంద్రశేఖర్ రాజు, వేములయ్య పట్టభద్రుల ఓటర్లకి పిలుపునిచ్చారు. శుక్రవారం సుండుపల్లి మండలంలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మద్దతుగా సుండుపల్లి గ్రామంలో చాకలపల్లి కుమ్మరపల్లి పోచంపల్లి పెద్ద బలిజపల్లి,గుటకాడ బలిజపల్లి, సామ్సేనుగడ్డహరిజనవాడలో ప్రచారం నిర్వహించడం జరిగింది. పట్టభద్రులను అభ్యర్థిస్తూ.పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగనందున జగన్ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేములయ్య మాజీ ఎంపీటీసీ మోహన్‌బాబు నాయుడు శివరాంనాయుడు చంద్రశేఖర రాజు, నం ద్యాల శివప్రసాద్ సురేష్ నాయుడు పురుషోత్తం రాజు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రమశిక్షణ ముఖ్యం



విశాలాంధ్ర-గాలివీడు: విద్యార్థులకు చదువు తోపాటు పాటు క్రమ శిక్షణ కూడా అంతే ముఖ్యమని ప్రధానోపా ధ్యాయులు రెడ్డెన్న, నిర్మలమ్మ లు పేర్కొ న్నారు. మండల కేంద్రంలోని రెడ్డెప్ప గారి రాజగోపాల్ రెడ్డి జూనియర్ మరియు డిగ్రీ కళాశాల (ఆర్ ఆర్ జి ఆర్)లో ఇంటర్మీడియట్ సెకండియర్ (ద్వితీయ సంవత్సరం) విద్యార్థుల ,డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థుల వీడ్కోలు సందర్భంగా శుక్రవారం కళాశాల ఆవరణలో ఫేర్ వెల్ డే వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా పాల్గొన్న జెడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ ఎం నిర్మల, జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల హెచ్ ఎం రెడ్డెన్న విశ్రాంత ఉపా ధ్యాయులు ఓబుల్ సుబ్బారెడ్డి, నారాయణ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా హెచ్ ఎం లు రెడ్డెన్న, నిర్మల మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించి పుట్టిన ఊరును, చదువు చెప్పిన ఉపాధ్యాయు లను,చదువుకున్న కళాశాలలను గౌరవిం చాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం అతిథులు, అధ్యాపకులను దుశ్శాలు వాలతో ప్రత్యేకంగా సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్రా రెడ్డి , కళాశాల గౌరవ సలహాదారులు ఓబుల్ రెడ్డి,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగిరెడ్డి,అధ్యాపకులు శివప్రసాద్ రెడ్డి,ఈశ్వర రెడ్డి,రాజసుబ్బారెడ్డి, రమణ,మహేష్ నాయుడు,అయ్యప్ప ,జనార్దన్ రెడ్డి,వెంకటేష్ తదితరులు,కళాశాల పూర్వ అధ్యాపకులు వలి,శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలసిన మాల మహానాడు నూతన కమిటీ సభ్యులు



విశాలాంధ్ర-చిట్వేలి : మాల మహానాడు నూతన్ కమిటీ సభ్యులు శుక్రవారం స్థానిక ఎస్ఐ సుభాష్ చంద్రబోస్‌ను మర్యాదపూర్వకంగా కలవ డం జరిగిందని మండల అధ్యక్షులు జోరోపల్లి వెంకట సుబ్బయ్య తెలియజేశారు. చిట్వేలి మండలంలో నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడుతూ ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నారని అభినందనీయం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి మాల మహానాడు ఐక్యవేదిక మండల ఉపాధ్యక్షుడు తమీదిపాటి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి లింగం నారాయణ, మండల కార్యదర్శి చంద్ర, యూత్ అధ్యక్షులు పర్లేపాటి పెంచలయ్య, యూత్ కార్యదర్శి జోరోపల్లి సంతోష్ నల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మండల విద్యాప్రదాత యర్రపురెడ్డి రవీంద్రారెడ్డి

విశాలాంధ్ర- సుండుపల్లె : పేద, బడుగు బలహీన వర్గాల కోసం ముందు చూపుతో నాడు (ఎం. కే.ఆర్) మిన్నంరెడ్డి కృష్ణారెడ్డి జూనియర్ కళాశాలను యర్రపు రెడ్డి రవీంద్రారెడ్డి స్థాపించడంతో ఎంతోమంది నిరుపేద విద్యార్థులు ఎంతో మంది ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ విదేశాలలో తమ విద్యార్థులు ఉన్నారని చివరి రక్తపు బొట్టు వరకు పేద ప్రజల కోసమే జీవించిన మహోన్నత నాయకుడు స్వర్గీయ యర్రపురెడ్డి రవీంద్రారెడ్డి అని మాజీ ప్రిన్సిపాల్ రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఎం.కే.ఆర్ జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే సందర్భంగా స్వర్గీయ యరపరెడ్డి రవీంద్రారెడ్డి విగ్రహానికి సతీమణి, కళాశాల కరస్పాండెంట్ యర్రపరెడ్డి జయమ్మ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జయమ్మ మాట్లాడుతూ కష్టపడి చదవడం కాకుండా ఇష్టపడి చదవాలని అప్పుడే మీరు అనుకున్న గమ్యాన్ని చేరతారని మీ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. అనంతరం సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీల్ కుమార్ పరీక్షలు ఎలా రాయాలో విద్యార్థులకు సూచించారు. అనంత రం పలువురు వ్యక్తులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ డిపార్ట్మెంట్ చీఫ్ శాంతయ్య, శ్రీనివాసులు, మాజీ ప్రిన్సిపాల్ రామచంద్ర రెడ్డి, సుబ్బరాజు, సుండుపల్లె జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు సునీల్ కుమార్, ఆరిజన్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రెడ్డి శేఖర్ రెడ్డి, శైలజ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథనాయక్, కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నేతలను గెలిపిద్దాం : సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యమ నేతలను గెలి పించుకుని ఆరాచకాల కు అక్రమాలకు అడ్డుకట్ట వేద్దామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వడ్డి జయసింహ తదితరులు పిలుపు నిచ్చారు.శుక్రవారం పట్టభద్రు ల, ఉపాధ్యాయుల నివాసాలకు, ప్రభుత్వ ప్రైవే టు కళాశాలలకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించి బ్యాలెట్ నమూనా చూపించి కరపత్రాలు అందజేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ విస్తృత ప్రచారం చేపట్టారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాలరాసే అరాచక శక్తులను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఉద్యోగుల హక్కులను కాలరాసి, ఉపాధ్యాయుల గౌరవాన్ని తగ్గించారన్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వామపక్షపార్టీలు బలపరిచే ఉద్యమ నేతలను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

బాస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతి

విశాలాంధ్ర-మదనపల్లి: ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయిని, చదువుల తల్లి సావిత్రీబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని, శుక్రవారం స్థానిక బాస్ కార్యాలయం నందు ఆమె స్మరంతి కార్యక్రమం జరిగింది. భారతీయ అంబేద్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే యం. నవాజ్ బాషా, బాస్ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ లు పాల్గొని సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె స్ఫూర్తితో ప్రతి మహిళా స్వీయ గౌరవం ప్రదర్శిస్తూ, సంఘ సంస్కరణ కోసం తన వంతు కృషి చేసి దేశాభివృద్ధికి తోడ్పాటును అందించాలని అయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బాస్ నేత శివప్రసాద్, వైసీపీ నాయకులు తట్టి శ్రీనివాసులు రెడ్డి, సహదేవ రెడ్డి లతోపాటు బాస్ నాయకులు సొన్నికంటి రెడ్డెప్ప, తలారి కృష్ణ, బురుజు జనార్దన్, యర్రంవారిపల్లి గంగాధర్, క్రాంతి, బురుజు రెడ్డిప్రసాద్, బురుజు చంద్ర, దళిత నాయకుడు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుదాం :టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు గౌరవం తగ్గించే ఆరాచక ప్రభుత్వానికి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి బలపరు స్తున్న అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెబుదామని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో నాయ కులు పులెల రమేష్ బాబు, నార్జాల హేమరాజ్, పోతురాజు నవీన్, కొమ్మా శివ, తేనేపల్లి చిన్న, లాల్ భాష, మారెల్ల రామకృష్ణ, అంకిపల్లి భువనేశ్వర్ తదితరులు శుక్రవారం కోడూరు టౌన్ లో ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఓటర్ల నివాసాలకు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు వెళ్లి అప్యాయంగా పలకరించి బ్యాలెట్ నమూనా చూపించి కరపత్రాలు అందజేసి ఓటర్ల లో చైతన్యం తీసుకువచ్చారు. పేదల సంక్షేమం లేదన్నారు.ఇలాంటి పరిస్థితులలో రాజ్యాంగ పరిరక్షణ కోసం మన ఓటు సామాజిక న్యాయం కోసం,నిరంతరం కృషి చేస్తున్న టిడిపి బలపరుస్తున్న మన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసనమండలికి పంపి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని ఓటర్లను కోరారు.

పాదయాత్రలో నారా లోకేష్‌తో పాటు నడిచిన జగన్మోహన్ రాజు

విశాలాంధ్ర-సుండుపల్లె : ఓ వైపు పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మద్దతుగా రాజంపేట నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తూనే మరోవైపు నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పాదయాత్రలో మదనపల్లిలో నారా లోకేష్‌తో పాటు నడవడం పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డ్రైనేజీ కాలువల్లో కదిలిన మురుగు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఉన్నటువంటి డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన మురికి నీరు ఎట్టి కెలకు ముందుకు సాగింది. శుక్రవారం విశాలాంధ్ర దినపత్రికలో నగరానికి దోమకాటు అనే కథ నం వెలుబడింది. ఈ కథనంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి వెంటనే శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల చేత కాలువల్లో పేరుకుపోయిన చెత్తను, మురుగును తొలగించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో పాటు పట్టణంలో పలు వార్డుల్లో డ్రైనేజీ కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తను రోడ్లపై వేయకూడదన్నారు. డ్రైనేజీ కాలవల్లో వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ వస్తువులను వెయ్యకూడదన్నారు.

కత్తి నరసింహారెడ్డిని ఎంఎల్‌సిగా గెలిపించుకుందాం

విశాలాంధ్ర- చిట్వేలి : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గానికి పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజులను గెలిపించుకుందాం నిజాయితీ నిబద్ధతకు అండగా నిలుద్దాం అని అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలంలో ఎమ్మెల్సీ విస్తృత ప్రసారం సందర్భంగా చిట్వేల్ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి కేశం ప్రసాద్ చిట్వేల్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి సామా గంగయ్య వారు మాట్లాడుతూ మార్చి 13న జరగబోయే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్ట భద్రుల శాసనమండలి ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారం తోపా టు అన్ని వర్గాల ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించే వ్యక్తులు బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్య ధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ స్థానిక చిట్వేల్ మండలం లో టౌన్ ప్రైవేట్ కళాశాల హై స్కూల్ విస్తృత ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి షాజహాన్ రాజీనామా

విశాలాంధ్ర -మదనపల్లి: మదనపల్లి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీ నామా చేశారు. శుక్రవారం ఆయన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి మదనపల్లి నియోజకవర్గం మెజార్టీ ప్రజల అభిప్రాయం మేరకు రాజీనామా చేయాల్సి వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత మదనపల్లి తంబాలపల్లి పుంగనూరు పీలేరు నియోజకవర్గంలో అభివృద్ధికి బదులు విధ్వంసకరపాలక జరుగుతుం దని ఆరోపించారు. అవినీతి భూకబ్జాలు అక్రమ కేసులతో ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాల్లో అభివృద్ధి అనేది ఎక్కడా కనబడలేదని అన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీ చేరి తిరిగి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు షంషీర్ భాష నాగూర్ పాల్గొన్నారు.

వివాహ శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని చిట్లూరు గ్రామం పాలన్న గారిపల్లెకు చెందిన కోటకొండ రామ్మోహన్ కుమా రుని వివాహ వేడుకలుకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి. సర్పంచ్ రామాంజులు, మాజీ ఎంపిటిసి హరినాథ రెడ్డి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు శివ, ఆదిరెడ్డి, అమర నాథరెడ్డి, శ్రీనివాసులు, బండపల్లె సుబ్బయ్య, చిన్న నరసింహులు పాల్గొన్నారు.

ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతార సావిత్రీబాయి పూలే

విశాలాంధ్ర- పీలేరు: ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తిరుపతి రోడ్డులో గల ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాల ఆవరణ లో చదువుల తల్లి సావిత్రీ బాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా సావిత్రీ బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపా ధ్యా యులు యస్. మహబూబ్ బాషా,మహిళా ఉపాధ్యాయ బృందం సునీత,రేవతి, కల్యాణి,, సుభాషిణి, ప్రజాసంఘాల నాయకులు మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, భారతీయ అంబేద్కర్ సేనా జిల్లా కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ భారత మాత చదువుల తల్లి సావిత్రీబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందుతూనే ఉంటుందని ఆ మహతల్లి వర్ధంతి యావద్భారతీయులు పురస్కరించు కొని ఘనమైన శ్రద్ధాంజలి ఘటించాలని తెలిపారు. కార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుబాష్,జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున,బాస్ పీలేరు నియోజక వర్గ అధ్యక్షులు ఎర్రబల్లి మల్లికార్జున, మాలమహానాడు నాయకులు పాటూరి ప్రసాద్, జి విజయ్ కుమార్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

అన్నమాచార్యలో సాంకేతిక సదస్సు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజంపేట నందు సాంకేతిక సదస్సు ఆన్ లైన్ విధానం ద్వారా నిర్వహించడం జరిగింది. నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎలక్ట్రికల్ సైన్సస్ (ఎన్.సీ.ఈ.ఎస్ -2023) అను పేరిట ఈఈఈ విభాగంలో నిర్వహించిన ఈ సాంకేతిక సదస్సుకు డాక్టర్ ఓ చంద్రశేఖర్, అసోసియేట్ ప్రొఫెసర్, ఈఈఈ విభాగం, ఎన్ఐటీ డిల్లీ వారు ముఖ్య అతిథిగా వ్యవహరించారు. ఈ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాలకు సంబంధించిన విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు వారి పరిశోధనా పత్రాలను సమర్పించడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు నూతన ఆవిష్కరణలకు దోహదపడతాయని ఈఈఈ విభాగాధిపతి, కన్వీనర్ డాక్టర్ ఎం పద్మలలిత తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓ హేమకేశవులు, డాక్టర్ పి గోపిలు కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్యంకు ధన్యవాదాలు తెలిపారు.

తాటి ముంజలు వచ్చేశాయ్..

విశాలాంధ్ర-పులివెందుల: వేసవి సీజన్ ప్రారంభంకావడంతో తాటి ముంజలు కూడా మార్కెట్‌లోకి వచ్చేశాయి. ప్రకృతి పరంగా లభించే పండ్లలో తాటిముంజలు కూడా ఒకటి. ప్రస్తుతం వీటి ధర డజను వంద రూపాయలలతో విక్రయిస్తున్నారు. వేసవిలో తాటి ముంజలు ఆరోగ్య ప్రదాయనిగా ప్రజలు భావిస్తారు. వీటికి శరీరంలో ఉష్ణం తగ్గించే పోషక విలువలు ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా మనిషికి చల్లదనంలో సేదతీర్చుందుకు ఇవి మిక్కిలి ఉపయోగపడతాయి. ఇవి ఎక్కువగా వాగులు, వంకలు, నదీతీర ప్రాంతాలల్లో కనిపిస్తాయి. తాటి ముంజలతో పాటు చెట్లు కూడా ఎంతో ఉపయోగపడతాయి. ఒకప్పుడు గృహ నిర్మాణాల విషయంలో వీటిని దంతెలుగా తయారు చేసుకునేవారు. సుమారు వందేళ్ల పాటు తాటి దంతెలు స్థిరంగా ఉంటాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇకపోతే పూరిగుడిసెలకు కూడా తాటాకులను వినియోగిస్తారు. తాటి ఆకులతో ఒకరమైన వస్తువులు కూడా తయారు చేస్తారు. ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో వాటి వినియోగం చాలా వరకు తగ్గిపోయింది. కాలగమనంలో ఇప్పుడు ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి మార్కెట్‌లో లభించే యాంత్రికరమైన వాటిని ఉపయోగించుకునేందుకు అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా తాటి దంతెల స్థానంలో సిమెంటుతో తయారు చేసిన వాటినే ఎక్కువగా వినియోగిస్తున్నారు. కానీ వీటి సంతతి చాలా వరకు తగ్గిపోతోంది. ఏది ఏమైనా ప్రస్తుత మార్కెట్‌లో డజను తాటి మంజలు వంద రూపాయలతో విక్రయం సాగుతోంది. ఇప్పుడిప్పుడే సీజన్ ప్రారంభంకావడం వల్ల వీటి ధర కాస్త ఎక్కువగానే ఉందని, త్వరలో వీటి ధర మరింత తగ్గే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. రవాణా చార్జీలు, నిత్యావసరాల ధరలు కూడా బాగా పెరిగిపోవడంతో తాము కూడా వీటి ధరను పెంచాల్సి వస్తుందని వ్యాపారులు చెబుతున్నారు. మానవాళికి ఎంతో ఉపయోగపడే తాటిచెట్లను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

పట్టభద్రులకు పిలుపునిచ్చిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-నందలూరు :: రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రావాలని ప్రముఖ విద్యావేత్త, రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు ఆదేశానుశారం, మాజీ జెడ్పిటిసి సభ్యులు యల్లటూరు శివరామరాజు, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్‌లు పట్టభద్రుల ఓటర్లకి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ఈ తుగ్లక్ పరిపాలనలో రాష్ట్రం వెనకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి లేక 30 సంవత్సరాల వెనక్కి వెళ్ళామని తిరిగి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అవసరం ఎంతైనా ఉందన్నారు. భావి భారత యువతకు ఉపాధి కావాలన్నా, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలన్నా,ఉద్యోగులకు సకాలంలో జీతాలు రావాలన్నా,నిరుద్యోగులకు ఉద్యోగాలు కావాలన్నా ఖచ్చితంగా ఈసారి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు కావాలన్నారు. ఈకార్యక్రమంలో మాడపూరి హేమలత,తోట శివశంకర్,కల్లూరు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

బెస్త కులాలను ఆదుకోండి: టీడీపీ రాష్ట్ర బెస్త సాధికార పార్టీ సభ్యులు చంద్ర

విశాలాంధ్ర-రామాపురం : యువగళం పాదయాత్రలో భాగంగా మదనపల్లిలో జరుగుతున్న యువగల పాదయాత్రలో భాగంగా రామాపురం మండలం గోపగుడిపల్లి పంచాయతీ నాగరాజు పల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బెస్త సాధికార కమిటీ సభ్యులు చంద్ర శుక్రవారం టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో కలిసి తమ డిమాండ్లను వివరించారు. ఈ సందర్భంగా బెస్తలు మత్స్యకారుల ఉనికి జీవనోపాధికి విఘాతం కలిగించే జగన్ అనాలోచిత నిర్ణయం జీవో నెంబర్ 217 ను బేషరతుగా రద్దు చేయాలనీ బెస్తలు రాయలసీమ వ్యాప్తంగా 12 నుంచి 15 లక్షల వరకు ఉన్నారని అనాది గా మత్స్యకారులు కోటాలో వచ్చే రాజకీయ పదవుల్లో రాయలసీమ బెస్తలకు అన్యాయం జరుగుతుందన్నారు. బెస్త కులాలకు గ్రామస్థాయి నుంచి శాసనమండలి వరకు తమ కులస్తులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో మత్స్యకారుల సొసైటీలకు వృత్తికి సంబంధించిన పనిముట్లను 75శాతం సబ్సిడీతో ఇచ్చారని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం తమ కులం వారికి అన్యాయం చేసింది అన్నారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. మత్యకారులు వేట ప్రమాద సమయంలో మరణిస్తే గత ప్రభుత్వం రూ.5 లక్షల వరకు ఇచ్చేవారని జగన్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో రూ. 10 లక్షలు ఇస్తామని అనేక షరతులు పెట్టి రాష్ట్రంలో 10శాతం కూడా ఇవ్వలేని పరిస్థితి ఈ ప్రభుత్వం చేసిందన్నారు. షరతులు లేకుండా రూ. 10 లక్షలు ఇవ్వాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగా ప్రతి చెరువుకు ఉచితంగా చేప పిల్లలు సరఫరా చేయాలని ప్రతి జిల్లాలలో కమ్యూనిటీ హాల్స్ ప్రతి నియోజకవర్గంలో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. పిప్ ఆంద్రా. పిప్ అబ్బులు వల్ల మత్స్యకారుల వృత్తిలో దళాలను తీసుకువచ్చి బెస్తల పొట్ట కొట్టే కుట్ర ఆపాలని పిప్ ఆంధ్ర పిప్ అబ్బులను రద్దు చేయాలని ఆయన తెలిపారు. మత్యకారుల భరోసా రాయలసీమ ప్రాంతానికి వర్తింపు చేయాలన్నారు. ఆయన వెంట రామాపురం మండల మత్స్యకారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీఎన్నికలలో వైస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించండి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు :- ఎమ్మెల్సీఎన్నికలలో వైస్సార్సీపీ అభ్యర్థులనేగెలిపించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక యం యం ఫంక్షన్ హాల్ నందు వైస్సార్సీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటలాడుతు ముఖ్యమంత్రి వైస్. జగన్మోహనరెడ్డి చేస్తున్నా అభిరుద్ది,సంక్షమ కార్యక్రమలు, సుపరిపాలన,ఉపాధి,ఉద్యోగ అవకాశలు ప్రజలకు తెలియజేయాలని హితవు పలికారు. అదేవిదంగా ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి హాజరై వైస్సార్సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించవలసిందిగా వైస్సార్సీపీ నాయకులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా పీలేరు పట్టణంలోని బలిజ వీధిలో బోరు మరమ్మతు పనులను పరిశీలించారు. రత్నం పాఠశాల వార్షిక దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు.వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అనుకూలంగా ప్రచారం చేశారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-కెవిపల్లి:-చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని కంభంవారి పల్లె మండలం జిల్లేళ్ళమంద ప్రాధమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.కె.వి.పల్లె లోని మండల పరిషత్ కార్యాలయం నందు"జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం"పై సంబంధిత అనుబంధ శాఖల మండల స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవంనిర్వహించడం జరుగుతుందన్నారు.మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రయివేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో గల ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరికీ అల్బెన్డజోల్ మాత్రలు మధ్యాహ్నం భోజనానంతరం పంపిణీ చేయడం జరుగుతుం దున్నారు. ఈ కార్యక్రమంలో గ్యారంపల్లె ప్రాధమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ పావని గౌరి, ఇఓఆర్‌డి లతీఫ్ ఖాన్, ఆరోగ్య పర్యవేక్షకులు పురుషోత్తం, విద్యాశాఖ రాజు మరియు ఐ.సి.డి.యస్. సిబ్బంది రవణమ్మ పాల్గొన్నారు.

పిఎండిఎస్ పద్ధతి ద్వారా రైతులు అధిక లాభాన్ని పొందవచ్చు

విశాలాంధ్ర-రామాపురం : రైతులు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్దతీ ద్వారా నిరంతర పంట అధిక దిగుబడిని లాభాలను పొందవచ్చుని అడ్వైజరీ బోర్డు చైర్మన్ అయోధ్య పురం పెద్దిరెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం అడ్వైజరీ బోర్డు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అడ్వైజరీ బోర్డు చైర్మన్ అయోధ్య పురం పెద్దిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పలు రకాల విత్తనాలను 20 నుంచి 35 రకాలు విత్తనపు కిట్లుగా తయారు చేసి రైతులందరికీ పంచి పెట్టడం ద్వారా రైతులు వాటిని వినియోగించు కోవచ్చునన్నారు. ఈ విత్తనాలు భూమిలో చల్లడం ద్వారా 365 రోజులు భూమి పచ్చదనం ఉండడమే కాక ఆదాయాన్ని ఇచ్చే పలు రకాలను పంటలను పండించుకుని రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చుని తెలిపారు. భూమిలో కర్బన శాతము నత్రజని శాతం పెరిగి నేల సారవంతంగా చేసుకోవచ్చుని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ రైతులకు అందరికీ అందుబాటులో ఉచితంగా విత్తనపు కిట్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ విత్తనాలను వినియోగించేయని రైతులు పీఎండిఎస్ ద్వారా అధిక లాభాన్ని పొందాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ మండల మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ. మధుకర్ .మండల యాంకర్ సూరం వెంకటరామిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

మండలి ఎన్నికలలో వైసిపి బరితెగింపు- భారీగా నకిలీ ఓట్లు

అధికార పార్టీ నిర్వాకంపై బత్యాల ధ్వజం

విశాలాంధ్ర-రాజంపేట : శాసనమండలి ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం బరితెగింపుకు దిగి అరాచకాలను సృష్టిస్తోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి బత్యాల చెంగలరాయుడు వైసిపి అరాచకాల పైన ధ్వజమెత్తారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయని మండళి అవసరం లేదని, మండళిపై రూపాయి ఖర్చు కూడా దండగేనని గతంలో 2022 జనవరి 28 న వ్యాఖ్యలు చేసిన జగన్ మోహన్ రెడ్డి నేడు అదే మండళి ఎన్నికలలో నకిలీ ఓట్లు, దాడులతో అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. జగన్ మాయాజాలంతో కళాశాల మెట్లెక్కని వారంతా పట్టభద్రులయ్యారని ఆరోపించారు. తిరుపతిలో భారీగా బోగస్ ఓట్లు నమోదయ్యాయని.. నెహ్రూ నగర్ లోని వైసీపీ కార్యాలయం చిరునామాతో 30 మంది నకిలీ పట్టభద్ర ఓటర్లు నమోదయ్యారని తెలిపారు. రాఘవేంద్ర నగర్ లోని 7/18 ఇంటి నెంబర్ తో 20 ఓట్లు, యశోద నగర్ లోని ఓ ఖాళీ స్థలంలో 10 ఓట్లు, బూతు నుంబర్ 228 లో చదువులేనివారు, ఒకే స్టాండు లోని 61 మంది ఓటర్లుగా నమోదయ్యారని అన్నారు. బూతు నంబరు 229 అనంతవీధిలో 50, చింతలచేను లోని బూతు నంబరు 223 లో 22 మంది పట్టభద్ర ఓటర్లుగా నమోదైనట్లు వివరించారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం మూలగుంటపాడు లో వైసీపీ నేత నడుపుతున్న డిగ్రీ కళాశాలలో 27 బోగస్ ఓట్లు నమోదు అయ్యాయని తెలిపారు. చిత్తూరు కానుక సంస్థల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ధనుంజయ యాదవ్ ను కిడ్నాప్ చేసేందుకు వైసిపి శ్రేణులు తెగబడ్డారని ఆరోపించారు. ఓ సాధారణ అధికారి ఆర్ జె డి ప్రతాపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణామండలి డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ కడప ఇంచార్జి పదవులు పొందారని.. ఆయన సతీమణి కల్పలత రెడ్డి 2021 లో కృష్ణ గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ అయ్యారని.. వారు ప్రస్తుత రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులను గెలిపించడం కోసం రంగంలోకి దిగారని ఆరోపించారు. పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంలో వైసీపీ మద్దతుతో పోటీ చేస్తున్న ఎం.వీ రామచంద్రారెడ్డిని గెలిపించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని.. కేవలం ఎన్నికల కోసమే ఆర్జెడిని కడప ఇంచార్జిగా నియమించడం జరిగిందని., బాధ్యతలు స్వీకరించిన వెంటనే పాఠశాల విద్య అధికారులతో అధికారిక సమావేశాల పేరుతో అంతర్గతంగా ఎన్నికల సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఫిబ్రవరి 17వ తేదీన అనంతపురం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను కలిపి విందు ఏర్పాటు చేస్తే అడ్డుకున్న విద్యార్థి సంఘాల నేతల పైన కేసులు పెట్టారని అన్నారు. విశాఖపట్నంలో ప్రసాద్ రెడ్డి వీ.సీ స్థాయి మరిచి అన్ని విలువలు వదిలేసి బరితెగించారని ఆరోపించారు. గ్రేటర్ విశాఖ ఎన్నికల అభ్యర్థుల ఎంపికలు ప్రసాద్ రెడ్డిదే కీలకపాత్ర అని.. అభ్యర్థులపై వర్సిటీ విద్యార్థులతో సర్వే చేయించారని, ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థులతో వర్సిటీలోనే వ్యూహ సమావేశాలు నిర్వహించారని అన్నారు. ఫిబ్రవరి 19వ తేదీన ఆయన ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం యూనివర్సిటీలోనే సమావేశం నిర్వహించారని అన్నారు.ఫిబ్రవరి 19వ తేదీన ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల కరస్పాండెంట్లు, సెక్రటరీలు, ప్రిన్సిపాల్ లకు ఏయూ రిజిస్టర్ పేరిట ఆహ్వానాలు పంపి విందు ఏర్పాటు చేశారని.. ఆ విందులో వై.వి సుబ్బారెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ కు ఓట్లు వేయాలని అడగడం దారుణమని అన్నారు. అధికార పార్టీ అభ్యర్థి తరపున బహిరంగంగా పాఠశాలల్లో ప్రచారం చేస్తున్న ప్రభుత్వం వారిని పట్టించుకోకుండా ప్రత్యర్థ అభ్యర్థులను, వారి వెంట నడిచే ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు పంపి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అధికారం చేతిలో ఉంటే ఎన్నికలు జరగకుండానే పదవులు ఎలా సొంతం చేసుకోవాలో వైసీపీకి తెలిసినంతగా ఎవరికి తెలియదని అన్నారు. నిరుద్యోగులు జగన్ ప్రభుత్వం పైన వ్యతిరేకత ఉన్నదని తెలుసుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ రోజునే పోలీసు నియామకాలకు సంబంధించి అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులతోనూ, గ్రామాలలో వాలంటీర్లతోనూ మండళి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఎన్నికలను ప్రహసనంగా మార్చారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు ఇది పరాకాష్ట అని, ప్రజాస్వామ్య వ్యవస్థలో బోగస్ ఓట్లను ఏరివేయాలని డిమాండ్ చేశారు. వీటన్నిటి పైన స్పష్టమైన ఆధారాలతో ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అనసూయమ్మ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రేపూరి వేణుగోపాల్, మిరియాల జ్యోతి, జడ శివ, జ్యోతి శివ, రాంనగర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ సిలబస్ పేరుతో అక్రమ అడ్మిషన్లు- పట్టించుకోని అధికారులు

బద్దె భాను ప్రకాష్ డిబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు పట్టణంలో ని గౌతమ్ పాఠశాల గుర్తింపుతో ప్రభుత్వ అనుమతి లేకుండా నడుపుతున్న తపస్య కార్పొరేట్ పాఠశాలలో సెంట్రల్ సిలబస్ సీబీఎస్ పేరుతో పట్టణంలోని విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి అక్రమ అడ్మిషన్లు చేస్తున్నారని డిబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బద్దె బానుప్రకాష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పీలేరు పట్టణంలోని మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులకు కరపత్రంలో విద్యార్థుల భవిష్యత్తును ఎర గా చూపి నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్నారని అనేకసార్లు మండల విద్యాశాఖ అధికారులకు విన్నవించిన ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. పీలేరు పట్టణంలో ఏ ఒక్క పాఠశాలకు సెంట్రల్ సిలబస్ గుర్తింపు లేదని అయినను వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ఈ మధ్యకాలంలో కొత్తగా వచ్చిన ఇలాంటి పాఠశాలలు కార్పొరేట్ తెలివితేటలు ఉపయోగిస్తూ మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్ల పీల్చుకునేందుకు ఇలాంటి కుయుక్తులు పందుతున్నారన్నారు మొదట ఇలాంటి గుర్తింపు లేని పాఠశాలల పై చర్యలు తీసుకొని మధ్యతరగతి కుటుంబాల చెందిన విద్యార్థుల ను ఇలాంటి వారి బారి నుండి కాపాడవలసిన జిల్లా ఉన్నత స్థాయి విద్య అధికారులు పాఠశాల యాజమాన్యం యొక్క ఆర్థిక అంగ బలానికి తలోగ్గి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు పీలేరు పట్టణంలో ప్రజలు ఇలాంటి గుర్తింపు లేని పాఠశాలల మూజులో పడి విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసుకొని ఆర్థిక ఇబ్బందులు పాలు కావద్దని వారు పిలుపునిచ్చారు ఇదే పట్టణంలో గతంలో ఒక పాఠశాల కార్పోట్ స్థాయిలో నిర్వహించి బదిలీ సర్టిఫికెట్ ఇచ్చే సమయంలో చదివింది ఒక పాఠశాల అయితే మరొక పాఠశాల పేరుతో బదిలీ సర్టిఫికెట్ రావడంతో తల్లిదండ్రులు ఆందోళన చేసిన పరిస్థితి చూసామన్నారు మళ్లీ అదే తరహాలో ఈ పాఠశాల నడుస్తుందన్నారు కాబట్టి వెంటనే దీనిపై డీఈవో చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు మెమోరాండం అందజేత

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం అన్నమయ్య జిల్లా కలెక్టం గిరీషని కలిసి మెమోరండం సమర్పించడం జరిగింది. అనంతరం అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆఫీసుకు వెళ్లి ఎస్పీ లేనందున ఎస్పీ కార్యాలయం సీసీకి కూడా మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ మెమరాండంలో రాయచోటి లో ఉన్న అత్యంత పురాతన దేవాలయమైన వీరభద్ర స్వామి దేవాలయం లో ప్రతి సంవత్సరం మార్చి నెల 26 నుంచి 31వ తేదీ వరకు సూర్య భగవానుడి కిరణాలు వీరభద్ర స్వామి పాదాలను సృజించేలా దేవాలయ నిర్మాణం జరిగింది. దేవాలయం ఎదురుగా ఉన్న వేప చెట్టు మరియు దానికి కట్టిన అన్య మత జెండాల వల్ల సూర్య భగవానుడి కిరణాలు వీరభద్ర స్వామి పాద పద్మాలను తాకడం లేదు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొని అన్య జండాలను మరియు వేప చెట్టు కొమ్మలను తొలగించాలని కలెక్టర్ కి వివరిస్తూ అలా తొలగించని పక్షంలో హిందువుల మనోభావాలు దెబ్బతిని శాంతిభద్రతలకు ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉన్నదని తెలియ చెప్పడం జరిగింది. కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించి ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ శ్రీ బాలాజీ, హిందూ చైతన్య వేదిక ఉమ్మడి కడప జిల్లా ప్రముఖ్ శ్రీ నీలకంటేశ్వర్ రెడ్డి, స్థానిక విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ బాధ్యులు మరియు స్వయంసేవకులు పాల్గొన్నారు.

కత్తి నరసింహారెడ్డి పోతుల నాగరాజులను గెలిపించండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉన్న ఉపాధ్యాయ ఉద్యమ నేత ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం అనేక జీవోలను తీసుకొచ్చిన పోరాటయోధుడు ఉపాధ్యాయ సేవకు అంకితమై పని చేస్తున్న కత్తి నరసింహారెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి సిపిఎస్ రద్దు కోసం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రైవేట్ స్కూల్స్ కాలేజీల ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కత్తి నరసింహారెడ్డిని, మేధావులకు జరిగే ఎన్నికల్లో పట్టభద్రులు ఉపాధ్యాయులు అందరూ ఆలోచించి తమ ఓటు వినియోగించుకోవాలని ఉపాధ్యాయులకు పట్టభద్రులకు కు పిలుపునివ్వడం జరిగింది. 34 సంవత్సరాల కాలంగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి, నిరుద్యోగ సమస్యల పైన, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పైన శాసనమండలిలో మాట్లాడి ఉపాధ్యాయులు నిరుద్యోగ సమస్యలు ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లేందుకు మనందరి తరపున పోతుల నాగరాజు గారిని కత్తి నరసింహారెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయులను పట్టబద్రుల ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మల లవకుమార్ పసుపులేటి కోటేశ్వరరావు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సర్వేపల్లి నరసింహ ఐఫ్ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శెట్టిపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించండి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పట్టభద్రులను కోరారు. శుక్రవారం కోడూరు టౌన్ రైల్వేస్టేషన్ రోడ్డులోని ఆదర్శ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని ఐదు మండలాలు కోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు మండలాలోని ప్రైవేటు స్కూల్స్, కళాశాల కరస్పాండెంట్స్ మరియు ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, ఉపసర్పంచి తోట శివసాయి, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, కంపరాజు నాగేంద్రరాజు, ప్రైవేటు స్కూల్స్, కళాశాలల కరస్పాండెంట్లు పంజం సుకుమారెడ్డి, ముత్యాల పెంచలయ్య, ఎస్ఎన్ శ్రీనివాసులు, కంచిరాజు చంగల్ రాజు, ఎంవి కుమార్, ముక్కా రాజశేఖర్ రెడ్డి,విక్టరీ నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కవోని ధైర్యంతో పోరాటం చేసిన పూలే: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మహిళా హక్కులే మానవ హక్కులని సావిత్రిబాయి పూలే ధైర్యంతో మడిమతిప్పని పోరాటం చేసి సాధించిందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు.శుక్రవారం సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాన విద్య కోసం పరితపించిందన్నారు భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా స్త్రీ విద్యను ప్రవేశపెట్టిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ముఖ్యంగా స్త్రీలను చైతన్యపరచడానికి 1852లో మహిళా సేవ మండల్ అనే మహిళా సంఘాన్ని స్థాపించిందన్నారు. సామాజిక అణిచివేతలు మూఢత్వాన్ని పారద్రోలి సత్యాన్ని సోదించడానికి 1873లో తన భర్త పూలే తో కలిసి సత్యశోధక సమాజాన్ని ప్రారంభించింది అన్నారు ఈ సంస్థ ద్వారా బాల్యవివాహాలకు బోడ నమ్మకాలకు సతి సహ గమనానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపిందన్నారు. బాల్యంలోనే వైవిధ్యాన్ని అనుభవించే ఎంతోమంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించిందని కొనియాడారు.పంజం సుకుమార్ రెడ్డి, పాలెంకోట రత్నమ్మ, తోట శివసాయి, చెవ్వ శ్రీనివాసులు రెడ్డి,నాయని హరికృష్ణ రెడ్డి,మల్లు కృష్ణారెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, తొండం రాజేంద్ర, పందేటి జనార్దన్ రాజు, సింగమాల రాజగోపాల్, కొరముట్ల చంద్రశేఖర్, తుమ్మల సురేష్, శారద,దామర్ల సిద్దయ్య, డివి రమణ, సింగమాల వినోద్ కన్నా,కంచర్ల రమణారెడ్డి, ఆంజనేయులు, వైఎస్ కరీముల్లా తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

చిన్నారుల ఆరోగ్యం మన అందరి బాధ్యత

విశాలాంధ్ర- రామాపురం : చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామాపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయకుమార్ అన్నారు. ఈనెల 14వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1సం నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అల్బెన్డజోల్ 400మీ.గ్రా మాత్రలు తప్పకుండా మింగించాలన్నారు. అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, మండలంలోని అంగన్వాడీ టీచర్లు, స్కూల్ టీచర్లు, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ తో సమావేశమై అల్బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, హైదర్ వలీ, మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు. సిహెచ్ఓ. హెల్త్ ఎలివేజర్ .సూపర్వైజర్లు. స్కూల్ హెడ్మాస్టర్లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రక్తం కొరత లేని సమాజం నిర్మించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ జిల్లా కేంద్రం రాయచోటిలో రక్తము కోరత లేని సమాజము నిర్మించాలని ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ పెర్కోన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ప్రక్కన సుండుపల్లె మండలం పించా కి చెందిన మస్తాన్బి అనే స్త్రీ కి రక్తము అవసరం కాగా డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్‌ని సంప్రదించగా అక్బర్ అలీ అనే డిగ్రీ చదువుతున్న విద్యార్థిచే బీ పాజిటివ్ రక్తదానము చేయించినట్లు హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ బ్లడ్ మోటివేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహమ్మద్, అర్షద్, ఆసిఫ్ పాల్గొన్నారు.

నేడు గంగమ్మ తిరణాల

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రానికి సమీపంలోని బండకాడ ఈడిగపల్లి వద్ద వెలసి ఉన్న గంగమ్మ ఆలయంలో నేడు తిరుణాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించి సాయంత్రం భజన కార్యక్రమాలతో పాటు జాగారం నిర్వహించారు. అనంతరం శనివారం ఉదయం ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించి రాత్రికి రంగురంగుల విద్యుత్ దీప అలంకరణచే చాందిని బండ్లు తిరిగి తిరుణాల అత్యంత వైభవంగా జరుగుతుందని కావున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని గ్రామస్తులు కోరారు.

నేటి ఉదయం నుంచి విద్యుత్ కోతలు

విశాలాంధ్ర - సుండుపల్లి : నేటి ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఏఈ రమేష్‌బాబు తెలియజేశారు. రెండవ శనివారంలో భాగంగా విద్యుత్‌కు తాత్కాలిక మరమ్మతులు చేపడుతుండడంతో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మండల వ్యాప్తంగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలియజేశారు. కావున ప్రజలు గమనించాలని తెలిపారు.

విఆర్‌ఏకు 24 వరకు రిమాండ్

విశాలాంధ్ర-గాలివీడు:అక్రమ వసూళ్ల పర్వంలో సస్పెండైన తాత్కాలిక విఆర్‌ఏ కోలా రమణను ఈనెల 24 వరకు రిమాండ్ విధించినట్లు ఎస్సై వెంకట శివకుమార్ తెలిపారు.బాధితులు,రెవెన్యూ అధికారుల పిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితున్ని శుక్రవారం లక్కిరెడ్డిపల్లి కోర్టులలో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ ఆదేశించినట్లు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కేసులో పూర్తి విచారణ చేసి తదనంతరం 23 లక్షలు వసూళ్లు చేసినట్లుగా స్పష్టమవగా నిందితుని నుంచి 5 లక్షలు వసూలు చేశామన్నారు.ఇకపై ఇలాంటి అత్యాసలకు పోయి ఎవరినీ గుడ్డిగా నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.

ఘనంగా వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల పరిధిలోని పెదినేని కాల్వ పంచాయతీ బూడిదెటిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండరామస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అత్యంత వైభవంగా సీతారామ కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది. ఉదయం స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం వేద పండితుల మంత్రోచ్ఛారణాల మధ్య మేల తాళాలతో సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. వచ్చిన భక్తులకు (విందు) అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు చుట్టుపక్కల గ్రామాలతో పాటు మండల కేంద్రం నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ నాయకుడు మదన్ రెడ్డి, అజయ్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ అజంతమ్మ, వైఎస్ ఎంపీపీ కదిరిచేను రెడ్డమ్మ, రవిప్రకాష్ రెడ్డి, శివారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

విశాలాంధ్ర - రాజంపేట: అన్నమయ్య డిపో కేంద్రంలో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి బిసి శేఖర్ డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల పైన శుక్రవారం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డిపో వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి బీసీ శేఖర్ మాట్లాడుతూ డ్రైవర్లు, కండక్టర్లకు డ్యూటీ చార్ట్ వెంటనే వేయాలని.. డ్రైవర్లకు గత రెండు నెలలుగా సెలవు మంజూరు చేయక సిక్కు లీవ్ లో చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా డబుల్ డ్యూటీ చేసిన సిబ్బందికి వెంటనే వేతనం మంజూరు చేయాలని, చిట్వేలి కోడూరు తిరుపతి సెక్టార్లలో బస్సు సర్వీసులు పెంచాలని., మిగిలిపోయిన కండక్టర్లను బలవంతంగా సెలవులు వేసే విధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు ఎం.నరసారెడ్డి, సహాయ కార్యదర్శి మల్లిఖార్జున, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, కోశాధికారి మౌలా, గ్యారేజ్ కార్యదర్శి సుధాకర్ కండక్టర్లు అమ్ములు, సరస్వతి, సుబ్బయ్య, శంకరయ్య, పరశురాం, జాఫర్ వల్లి,సుధాకర్,రఫీ, అంకయ్య, ప్రతాప్, నాయక్ పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు ఇవ్వండి

విశాలాంధ్ర-రాజంపేట: ఈనెల 13వ తేదీన జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల రెడ్డికి మద్దతుగా శుక్రవారం టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దెపల్లి ప్రతాప్ రాజు ఆధ్వర్యంలో జోరుగా మందరం గ్రామ పంచాయతీలోని రచపల్లిలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేయాలని పట్టపద్రులను కోరారు. నిరుద్యోగుల సమస్యలపై శాసన మండలిలో గళం ఎత్తే నాయకుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, కుమార్, సంపతి కృష్ణయ్య పాల్గొన్నారు.